# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | గురువారం - 08 - మే - 2025 | సంపుటి : 2 | సంచిక : 347 | పేజీలు : 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


ఆపరేషన్ సిందూర్ -

## క్యాబినెట్ సమీక్ష, ప్రపంచానికి భారత్ సందేశం



- దేశంలోని అగ్రహావేశాల మధ్య మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన క్యాబినెట్ సభ్యులు
- ఆపరేషన్ సిందూర్ అనంతరం రాష్ట్రపతి తో ప్రధాని భేటీ
- ప్రత్యక్షంగా ఆపరేషన్ పర్యవేక్షించిన ప్రధాని మోదీ

వివరాలు 2లో..

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్..



- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో ఎదురుకాల్పులు
- ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు నిర్ధారణ
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న కాల్పులు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం

వివరాలు 2లో..



ఆపరేషన్ సిందూర్ అనంతరం

## తెలంగాణలో భద్రతా సమీక్ష

### రేవంత్, భట్టి కీలక ఆదేశాలు

- మాక్ డ్రిల్ అనంతరం భద్రతా వ్యవస్థపై సమగ్ర సమీక్ష
- అధికారులకు ముందస్తు చర్యలపై ముఖ్యమంత్రి సూచనలు
- హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాముఖ్యత – ఆర్మీ, ఐటీ, విమానాశ్రయాల వద్ద బలమైన భద్రత
- విదేశీ రాయబార కార్యాలయాల వద్ద ప్రత్యేక భద్రత చర్యలు
- అత్యవసర విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు – అప్రమత్తంగా ఉండాలన్న ఆదేశం
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ

2లో..

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్

# ఆపరేషన్ సిందూర్

## 25 నిమిషాల్లో 9 ఉగ్ర స్థావరాల ధ్వంసం

- భారత త్రివిధ దళాల సంయుక్త ప్రహారమే 'ఆపరేషన్ సిందూర్' విజయానికి మూలం
- 24 క్షిపణులు – 25 నిమిషాలు: ఉగ్ర స్థావరాలపై అచ్ఛం ప్రణాళికతో దాడి
- డ్రోన్ల పర్యవేక్షణలో రియల్ టైమ్ టార్గెట్లపై క్షిపణుల వర్షం
- లక్ష్యంగా 9 కీలక స్థావరాలు – జైషే మహ్మద్, లష్కరే తైబా ప్రధాన గడ్డలు
- పీఓకేలో ముజఫరాబాద్, భీంబేర్... పాక్‌లో బహవల్‌పూర్ కీలక లక్ష్యాలు
- మౌలిక సదుపాయాలు, ట్రైనింగ్ క్యాంపుల సమూల ధ్వంసం
- దాడికి ముందు భారత దళాల శ్రద్ధగల గూఢచర్యం, సమగ్ర ప్లానింగ్

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్ 25 నిమిషాల్లో 24 క్షిపణులతో దాడులు చేసి ఉగ్రవాద మూకల ఆటకట్టించింది. చెప్పినట్టే చేసి టెర్రరిస్టులకే టెర్రర్ అంటే ఏంటో చూపించింది. బుధవారం తెల్లవారుజామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు 25 నిమిషాల పాటు ఆపరేషన్ జరగ్గా, 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడానికి 24 క్షిపణులను భారత్ ప్రయోగించింది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సంయుక్తంగా, పరస్పర సమన్వయంతో నిర్వహించాయి. ఉగ్ర స్థావరాలపై ఎటాక్ కోసం భూమి నుంచి, గాలి నుంచి ప్రయోగించే క్షిపణులతో పాటు లేజర్ నిర్దేశిత క్షిపణులు, ఉపగ్రహ గైడెడ్ గ్లైడ్ బాంబులను భారత్ ఉపయోగించింది. నిఘా డ్రోన్‌ల రియల్ టైమ్ పర్యవేక్షణలో అతి తక్కువ ప్రాణనష్టంతో ఉగ్రవాద స్థావరాలను కచ్చితత్వంతో భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో పదుల సంఖ్యలో పాక్ ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ మరణాల వివరాలను తగ్గించి చూపేందుకు పాకిస్తాన్ యత్నిస్తున్నట్లు సమాచారం.

**దాడికి ముందు కసరత్తు!**

ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి ముందు భారత త్రివిధ దళాలు పెద్ద కసరత్తే చేశాయి. తొలుత పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లోని ప్రధాన ఉగ్రవాద స్థావరాల లొకేషన్లను అత్యంత కచ్చితత్వంతో గుర్తించాయి. ఇందుకోసం భారత నిఘా వర్గాలు అందించిన సమాచారాన్ని వాడుకున్నాయి. పాక్, పీఓకేలోని ముజఫరాబాద్, కోట్లి, బహవల్‌పూర్, రావల్ కోట్, చాక్స్వరి, భీంబేర్, నీలం వ్యాలీ, జీలం, చాక్వల్‌లలో ఉన్న నిర్దిష్ట ఉగ్రవాద స్థావరాలను టార్గెట్‌లుగా భారత్ ఎంచుకుంది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు లష్కరే తైబా, జైషే మహ్మద్ గతంలో భారత్‌లో ఎన్నో ఉగ్రదాడులకు పాల్పడ్డాయి. ఈ రెండు ఉగ్ర సంస్థలకు నిలయాలుగా, స్థావరాలుగా మారిన 9 నిర్దిష్ట ప్రాంతాలనే తమ లక్ష్యంగా భారత త్రివిధ దళాలు ఎంచుకున్నాయి. వీటిలో నాలుగు ఉగ్ర స్థావరాలు పాకిస్తాన్‌లో ఉండగా, మిగతా ఐదు ఉగ్ర స్థావరాలు పీఓకేలో ఉన్నాయి.

**బహవల్‌పూర్, ముజఫరాబాద్, భీంబేర్‌లో!**

బహవల్‌పూర్ అనేది జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు అడ్డాగా మారింది. ఉగ్రవాదులను జమ్మూకశ్మీరులోకి చొరబాటుకు పంపేందుకు ముజఫరాబాద్, భీంబేర్‌లను పాక్ ఉగ్రవాద సంస్థలు ఎంట్రీ పాయింట్లుగా వాడుకుంటున్నాయి. దీనిపై భారత భద్రతా సంస్థలకు పక్కా సమాచారం అందింది. అందుకే వాటిని ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా టార్గెట్ చేశారు. మొత్తం మీద 9 ఉగ్రవాద స్థావరాల్లోని డ్రోన్లతో భారత్‌పై నిఘా పెట్టే కమాండ్ కంట్రోల్ సెంటర్లు, ట్రైనింగ్ క్యాంపులు, ఆయుధ డిపోలు, ఇతరత్రా మౌలిక సదుపాయాలను భారత సేనలు విజయవంతంగా ధ్వంసం చేశాయి. ఇవన్నీ రాత్రికి రాత్రి పాక్ ఆక్రమిత కశ్మీరులో ఏర్పాటు కాలేదు. గత 30 ఏళ్లుగా పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి అందుతున్న ఆర్థికసాయంతోనే ఉగ్రవాదులు ఈ మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేసుకున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.



## ఎప్పుడు? ఎక్కడ? ఎలా?

### ఆపరేషన్ సిందూర్ వీడియోలు రిలీజ్ చేసిన భారత్ ఆర్మీ



పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయడానికి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినట్టు కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని నాశనం చేశారు. గత మూడు దశాబ్దాలుగా పాకిస్తాన్‌లో ఉగ్రవాదుల

పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన 15 రోజుల తర్వాత, భారత సైన్యం తన శక్తిని ప్రదర్శించి, ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ వైమానిక దాడిలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబం, సన్నిహితులు సహా అనేక మంది ఉగ్రవాదులు మరణించారు. భారత ప్రభుత్వం బుధవారం (ఏప్రిల్ 07, 2025)న ఆపరేషన్ సిందూర్ వీడియో, ఫోటోగ్రాఫిక్ ఆధారాలను విడుదల చేసింది.

సైనిక అధికారులు ఉగ్రవాద స్థావరాలపై దాడికి సంబంధించిన క్లిప్‌లను కూడా చూపించారు.

కు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇవి పాకిస్తాన్, పీఓకే రెండింటిలోనూ విస్తరించి ఉన్నాయి.

**కల్నల్ సోఫియా ఖురేషి ప్రెస్ మీట్‌లో ఏం చెప్పారు?**

కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, POJKలో మొదటి లక్ష్యం ముజఫరాబాద్‌లోని సవాయి నాలా క్యాంప్ అని చెప్పారు. ఇది నియంత్రణ రేఖ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది లష్కరే తోయిబా శిక్షణా కేంద్రం. 2024 అక్టోబర్ 20న సోనామార్గ్, 24 అక్టోబర్ 2024న గుల్మార్గ్, 22 ఏప్రిల్ 2025న పహల్గామ్‌లో జరిగిన దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులు ఇక్కడే శిక్షణ పొందారు.

## ఉగ్రవాదంపై భారత్ సైనిక చర్యను ప్రశంసించిన బీఆర్ఎస్ అధినేత

- "ఉగ్రవాదం ఎక్కడి నుంచైనా మానవాళికి హానికరం" అంటూ కేసీఆర్ వ్యాఖ్య
- ప్రపంచ శాంతి కోసం ఉగ్రవాద నిర్మూలనపై ఏకతాటిపైకి రావాలని పిలుపు



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఒక భారతీయుడిగా తాను గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదం సమూలంగా అంతం కావాల్సిందేనని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను" అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా అది ప్రపంచ మానవాళికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, దాని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని కచ్చితంగా అంతమొందించాలని ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతి, సామరస్యాలు నెలకొనాలంటే ఉగ్రవాద నిర్మూలనకు సానుకూల దృక్పథంతో ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. అప్పుడే ఉగ్రవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, శాంతిని స్థాపించగలమని తెలిపారు. ఈ మేరకు సైన్యం నిరంతర అప్రమత్తతతో, శక్తియుక్తులతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## పాక్ షెల్లింగ్ దాడులు

- 15 మంది పౌరులు మృతి, భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో ప్రతీకారం
- LoC, IB వెంబడి పాక్ దాడులు – పూంఛ్, తంగ్ధర్‌లో విధ్వంసం
- జైష్, లష్కర్, హిజ్బుల్ శిబిరాలే ప్రధాన లక్ష్యం
- గురుద్వారాలపై దాడులు – ముగ్గురు గురుసిఖ్‌లు మృతి, అకాలీ దళ్ ఆవేదన
- పౌరుల భద్రతపై కేంద్రం అప్రమత్తం – అమిత్ షా కీలక ఆదేశాలు

2లో..



హైదరాబాద్‌లో

## 'ఆపరేషన్ అభ్యాస్' మాక్ డ్రిల్

- పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ఆదేశాల మేరకు డ్రిల్
- నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఎన్‌ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణ
- సైరన్లు మోగించి అత్యవసర పరిస్థితులపై ప్రజలకు అవగాహన
- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారుల పర్యవేక్షణ

2లో..

## ప్రతీకారం తీర్చుకుంటాం

### పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ స్పందన

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)



పహల్గాం దాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తొలిసారి స్పందించారు. గత రాత్రి తమ దేశంపై జరిగిన దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామన్నారు. జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన.. దీటుగా సమాధానం ఎలా ఇవ్వాలో తమ దేశానికి, తమ బలగాలకు తెలుసునన్నారు. పాక్ సాయుధ దళాలకు దేశం మొత్తం అండగా నిలుస్తుందన్నారు. "మనం వెనక్కి తగ్గుతున్నామని వారు అనుకుంటున్నారని, కానీ, ఇది ధైర్యవంతుల దేశమని వారు మరచిపోయారు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఉగ్రస్థావరాలపై భారత సైనిక చర్య నేపథ్యంలో పాకిస్థాన్ అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించింది. అన్ని ఆసుపత్రుల సిబ్బంది అత్యవసర విధుల్లో ఉండాలని ఆదేశించింది. దేశవ్యాప్తంగా 48 గంటలపాటు గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, బుధవారం సాయంత్రానికి ప్రధాన మార్గాల్లో విమాన రాకపోకలను పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించింది. ఇస్లామాబాద్, పంజాబ్‌లలో విద్యాసంస్థలు మూసివేసింది. దేశవ్యాప్తంగా భద్రతా బలగాలను సిద్ధంగా ఉంచింది. ఇక భారత్ జరిపిన దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, 46 మందికి గాయాలయ్యాయని పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్ డైరెక్టర్ జనరల్ వెల్లడించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పాక్ షెల్లింగ్ దాడులు

- 15 మంది పౌరుల మృతి, భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో ప్రతీకారం
- LoC, IB వెంబడి పాక్ దాడులు – పూంచ్, తంగ్ధర్‌లో విధ్వంసం
- జైష్, లష్కర్, హిజ్బుల్ శిబిరాలే ప్రధాన లక్ష్యం
- గురుద్వారాలపై దాడులు – ముగ్గురు గురుసిఖ్‌లు మృతి, అకాలీ దళ్ ఆవేదన
- పౌరుల భద్రతపై కేంద్రం అప్రమత్తం – అమిత్ షా కీలక ఆదేశాలు
- BSF, స్థానిక పరిపాలన సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు ప్రజల తరలింపు
- పౌరుల మృతిపై తీవ్ర ఆవేదన – తగిన పరిహారం, కట్టుదిట్టమైన భద్రతపై డిమాండ్లు



(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

జమ్మూ కశ్మీర్‌లో లైన్ ఆఫ్ కంట్రోల్ (LoC), అంతర్జాతీయ సరిహద్దు (IB) వెంబడి (Pakistan Shelling Attack) పాకిస్తాన్ బుధవారం షెల్లింగ్ దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 15 మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోగా, మరో 43 మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్తాన్ దాడులకు ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరిట బుధవారం తెల్లవారుజామున 1:05 గంటలకు పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (PoK)లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని 25 నిమిషాల పాటు ఖచ్చితమైన దాడులు చేసింది. ఈ దాడులు జైష్‌ఏమహమ్మద్ (JeM), లష్కర్‌ఏతొయిబా (LeT), హిజ్బుల్ ముజాహిదీన్ సహా పలు ఉగ్రసంస్థల శిబిరాలపై జరిగాయి.

పాక్ దాడులతో కశ్మీర్‌లో విధ్వంసం

పాకిస్తాన్, పీఓకెలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు ప్రారంభించిన కొన్ని గంటల తర్వాత ఈ దాడులు జరగడం విశేషం. పాకిస్తాన్ భారీ షెల్లింగ్ దాడుల కారణంగా జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్, తంగ్ధర్ ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ దాడుల్లో LoC, IB వెంబడి ఉన్న గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. శిథిలాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కిటికీల సమీపంలో గాజు శకలాలు చిందరవందరగా కనిపించాయి. ఈ దాడుల్లో సామాన్య పౌరులు తీవ్రంగా నష్టపోయారు.

పాక్ దళాలు

ప్రధానంగా పూంచ్ జిల్లాలోని సెంట్రల్ గురుద్వారా శ్రీగురు సింగ్ సభా సాహిబ్‌పై పాక్ దళాలు జరిపిన దాడిలో ముగ్గురు గురుసిఖ్‌లు మరణించారు. శిరోమణి అకాలీ దళ్ (SAD) అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఈ ఘటనపై Xలో స్పందిస్తూ, మరణించిన వారిలో భాయ్ అమ్రీక్ సింగ్ జీ (రాగీ సింగ్), భాయ్ అమర్‌జీత్ సింగ్, భాయ్ రంజిత్ సింగ్ ఉన్నారని తెలిపారు. శిరోమణి అకాలీ దళ్ మరణించిన గురుసిఖ్‌ల కుటుంబాలకు పూర్తి సంఘీభావాన్ని తెలియజేసింది. ఈ బాధాకర సమయంలో బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని, వీరి త్యాగాన్ని గౌరవించాలని డిమాండ్ చేసింది.

పౌరుల భద్రతకు ప్రాధాన్యం

మరోవైపు ఆపరేషన్ సింధూర్ పేరుతో కాల్పులు కొనసాగిన నేపథ్యంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షా LoC, IB సమీపంలోని పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఇప్పటికే ఆదేశించారు. ఆయన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF) డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌధరి, జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో ఫోన్ ద్వారా నిరంతరం సంప్రదించారు. పౌరుల భద్రత భారత్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని షా అధికారులకు స్పష్టం చేశారు. అయినప్పటికీ పౌరులు మరణించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



# ఆపరేషన్ సిందూర్ – క్యాబినెట్ సమీక్ష, ప్రపంచానికి భారత్ సందేశం

- స్ట్రైక్స్ వివరించిన ప్రధాని మోదీ – క్యాబినెట్‌లో గర్వకారణమైన క్షణంగా పేర్కొనటం
- దేశంలోని ఆగ్రహావేశాల మధ్య మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన క్యాబినెట్ సభ్యులు
- ఆపరేషన్ సిందూర్ అనంతరం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని భేటీ
- ప్రత్యక్షంగా ఆపరేషన్ పర్యవేక్షించిన ప్రధాని మోదీ

(ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు)

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ స్ట్రైక్స్ గురించి ప్రధాని సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ మాట్లాడారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్..

- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో ఎదురుకాల్పులు
- ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు నిర్ధారణ
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న కాల్పులు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో ఈ ఉదయం భద్రతా బలగాలు మరియు మావోయిస్టుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మరణించినట్లు అధికార వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), కోబ్రా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) కు చెందిన బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ఈ కీలక ఆపరేషన్‌ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీ) వివేకానంద సిన్హా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందరరాజ్ లు ఎప్పటికప్పుడు ఆపరేషన్ పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలోని బలగాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో బలగాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.




# ఆపరేషన్ అభ్యాస్ మాక్ డ్రిల్

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్డీఓ, మౌలాలి ఎన్ఎఫ్సీలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు ఈ కార్యక్రమం కొనసాగింది.







# ఆపరేషన్ సిందూర్ అనంతరం తెలంగాణలో భద్రతా సమీక్ష

## సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి కీలక ఆదేశాలు

- మాక్ డ్రిల్ అనంతరం భద్రతా వ్యవస్థపై సమగ్ర సమీక్ష
- అధికారులకు ముందస్తు చర్యలపై ముఖ్యమంత్రి సూచనలు
- హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాముఖ్యత – ఆర్మీ, ఐటీ, విమానాశ్రయాల వద్ద బలమైన భద్రత
- విదేశీ రాయబార కార్యాలయాల వద్ద ప్రత్యేక భద్రత చర్యలు
- అత్యవసర విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు – అప్రమత్తంగా ఉండాలన్న ఆదేశం
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ
- మే 8న భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీ



**తెలంగాణలో మాక్ డ్రిల్ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో భద్రతా పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు అనేక ప్రాంతాల్లో భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులకు ఆదేశించారు. దీంతోపాటు రేపు సాయంత్రం భారత సైన్యానికి సంఘీభావంగా నిర్వహించే ర్యాలీలో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు.**

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో భద్రతా పరిస్థితులను బలోపేతం చేయడంలో భాగంగా, ఆపరేషన్ సిందూర్, మాక్ డ్రిల్ అనంతరం ఏర్పడిన పరిస్థితులపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర భద్రతా యంత్రాంగం సంసిద్ధతను పరిశీలించి, ముందస్తు చర్యలపై అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమాలు రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరోధించడానికి, ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించినవి.

**కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు..**

సమీక్ష సమావేశంలో, రాష్ట్రంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఆర్మీ, నేవీ కార్యాలయాలు, రక్షణ రంగ సంస్థలు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, విదేశీ రాయబార కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో పర్యటిస్తున్న విదేశీ పర్యాటకులకు తగిన రక్షణ కల్పించాలని, కేంద్ర నిఘా బృందాలతో రాష్ట్ర నిఘా బృందాలు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "హైదరాబాద్ నగరం దేశ రక్షణ పరంగా వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతం. ఈ నేపథ్యంలో, రాష్ట్ర యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఐటీ సంస్థలు, విమానాశ్రయం, రక్షణ సంస్థల వద్ద భద్రతను పెంచాలి. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేసుకుని, సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

సమీక్ష సమావేశంలో, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఆదేశించారు. నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడకుండా సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని, అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కేంద్రంగా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

**వెంటనే చర్యలు..**

రాష్ట్ర ప్రభుత్వం ఈ సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు చేపట్టింది. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎస్, డీజీపీ, స్థానిక మిలటరీ అధికారులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సాయంత్రం జరిగిన మాక్ డ్రిల్‌ను స్వయంగా పర్యవేక్షించి, రాష్ట్ర యంత్రాంగం సంసిద్ధతను సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీ..

**ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి నైతిక మద్దతు ఇవ్వడానికి, మే 8న సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించాలని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం నిర్ణయించారు. ఈ ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావు లేదన్నారు. భారత సైన్యానికి మనం నైతికంగా అండగా నిలవాలని కోరారు. యువత ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని, సైన్యానికి సంఘీభావం తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.**

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
గురువారం-08- మే 2025
వరంగల్





# ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **నేడు జరిగే డిప్యూటి సీఎం, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి**
- **ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద ఏర్పాట్లను తనిఖీ జిల్లా కలెక్టర**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నేడు (మే 8) న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రిని కలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మే 8న జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని, తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, సంబందించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకోని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**--పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద రావు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.ఇందులో భాగంగానే పెద్దమందడి మండలం మద్దిగట్ల , మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15 రోజులపాటు ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడుతుందని ప్రధానోపాధ్యాయులు వరప్రసాదరావు తెలిపారు.. ఇందులో విద్యార్థులకు యోగ, మెడిటేషన్, బ్రీతింగ్ ఎక్సర్సైజెస్, మొదలగునవి మొదట నేర్పించి ఆ తర్వాత గణితంలో మెలకువలు సైన్స్ లో చిన్న చిన్న ప్రయోగాలు మొదలగునవి నేర్పించబడుతుంది. జానపద మరియు భరతనాట్యం తదితర వాటి గురించి నేర్పించడం జరుగుతుంది. కరాటే హాకీ ఫుట్బాల్ క్రికెట్ తదితర ఆటలలోని మెలకువలను కూడా తెలియజేసి విద్యార్థులకు నేర్పించడం జరుగుతుంది.ఇందుకుగాను వాలంటీర్ల ఏర్పాటు చేసుకొని గ్రామంలో ఉండే విద్యార్థులందరికీ శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని కోరుతున్నాము. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాదరావు మరియు ఉపాధ్యాయ బృందం విద్యా వాలంటీర్లు రాధ, నందిని పావని శిక్షణ ఇస్తున్నారు.





# 25 ఏళ్లకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పూర్వ విద్యార్థుల భావోద్వేగ సన్నివేశాలు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

25 ఏళ్ల తర్వాత కలుసుకున్న ఆ విద్యార్థులు,ఉపాధ్యాయులు ఒక్కరికి ఒక్కరు చూసుకొని భావోద్వేగ నికి గురైన సంఘటన పెద్దమందడి మండలం మద్దిగట్లమోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోనిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనలో చోటు చేసుకుంది. మద్దిగట్ల మోజర్ల ఉన్నత పాఠశాల పదవ తరగతి 1998=1999 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు.మిత్రులంతా నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరూ ఆనంధంగా గడిపారు.ఈ సందర్భంగా మిత్రులంతా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆట పాటలతో సరదాగా గడిపారు.బలపం పట్టించి ఆ ఆ లు నేర్పిన గురువులతో పాటు పదవ తరగతి లో పాఠాలు చెప్పిన గురువులందరిని సన్మానించారు.పాఠశాల లో చదువుకొని పదవ తరగతి పూర్తి అయిన తర్వాత.. ఉన్నత చదువులు చదివి కొందరు ఉద్యోగస్తూ లుగా,మరి కొందరు వ్యాపారల, రాజకీయ వంటి రంగాలలో స్థిర పడిన వారు కొందరుకాగా మరికొందరు పుట్టిన ఊరు లోనే సొంత వ్యాపార లు చేస్తూ సెటిల్ అయ్యారు. 2015 లో కొందరు కలుసుకొని అప్పటినుంచి వీరందరూ ఒక గ్రూపుగా ఏర్పడి తమలో ఎవరికైనా సమస్యలు ఉంటే తోడ్పాటును అందించడం వంటివి చేస్తున్నారు. అందులో భాగంగానే మళ్లీ 25 సంవత్సరాల తర్వాత బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్యాబోధన చేసిన గురువులకు సన్మానం చేసి వారికి జ్ఞాపికలను అందజేశారు. గురు పాదాలకు పూల అభిషేకం చేసి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాపన్న, డి రాములు, ఉపాధ్యాయులు రమేష్ గౌడు, శాంతన్న,విజయభాస్కర్ రెడ్డి, విమల లక్ష్మి, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి ఆటోమేటెడ్ మల్టీ-మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏ ఎం బి ఐ సి) శిక్షణ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



ఆటోమేటెడ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏ ఎం బి ఐ సి) అనేది నేరం జరిగిన ప్రదేశాల నుండి నేరస్థుల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మరియు ఐరిస్ స్కాన్ డేటా ఆధారంగా నేరాలను గుర్తించడానికి ఒక అధునాతన నేర గుర్తింపు వ్యవస్థ అని క్లూస్ టిమ్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందికి ఏ ఎం బి ఐ సి యొక్క సాంకేతికత పరిజ్ఞానాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు.

ఫింగర్ఇంప్రెషన్ మరియు పామ్ప్రింట్ ముద్రలను ఉపయోగించి నేరస్థులను గుర్తించడానికి తెలంగాణ పోలీసులు ఏ ఎఫ్ ఐ ఎస్ (ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్) ను ఉపయోగిస్తున్నారు. కొత్త క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) యాక్ట్, 2022 అమలులో భాగంగా, తెలంగాణ పోలీసులు తన సాంకేతికతను ఆటోమేటెడ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (అంబిస్) కు అప్గ్రేడ్ చేశారని తెలిపారు. బయోమెట్రిక్ డేటా సేకరణ యొక్క పరిధిని విస్తరించి, ఇందులో ఐరిస్, ముఖం, పాద ముద్రలు, భౌతిక కొలతల నిల్వ (ఎత్తు మరియు బరువు), సంతకాలు మరియు చేతివ్రాతలు గుర్తించటం జరుగుతుంది. పోలీసు పెట్రోలింగ్ బృందం మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ఉపయోగించడం ద్వారా అనుమానితుడికి నేర చరిత్రలు ఉన్నాయా లేదా అనేది అక్కడికక్కడే నిర్ధారించగలదని తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రల ఆధారంగా నేరాన్ని గుర్తించడంతో పాటు, ఈ విధానం 100% ఖచ్చితత్వంతో నేరస్థులను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు



# వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143

**పాలకుర్తి , తెలంగాణ ముచ్చట్లు :**



వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.97,143 వచ్చినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025 మార్చి 21నుంచి 2025 మే 07 వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు, 48 రోజుల ఆదాయాన్ని ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప్పలమ్మ టెంపుల్ ఈవో కేకే రాములు పర్యవేక్షణలో లెక్కించారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# దళితుల భూముల్లో గోదాం నిర్మాణం చేయొద్దు

**– మోజర్ల గ్రామ దళితులు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో సర్వే నెంబర్ 331లో నూతనంగా నిర్మించే గిడ్డంగుల గోదాం నిర్మాణాన్ని ఆపాలని మోజర్ల గ్రామ దళితులు బుధవారం పెద్దమందడి తాసిల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. దళితులు మాట్లాడుతూ...2023 సం. లో అక్కడే కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మించాలని ప్రయత్నించినప్పటికీ అప్పటి కలెక్టర్ యాశ్విన్ భాషాకి దళితుల భూముల్లో నిర్మించొద్దని వినతి పత్రం ద్వారా వివరించినప్పటికీ వారు విరమించారు. కానీ ఈ మధ్యకాలంలో అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గిడ్డంగుల గోదాంలను నిర్మించాలని మంగళవారం సర్వే చేస్తుండగా దళిత రైతులు అడ్డుకోవడం జరిగింది.ఈ గోదాం నిర్మాణం చేపట్టవద్దని వినతి పత్రం ద్వారా ఎమ్మార్వోకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు, రైతులు పాల్గొనడం జరిగింది.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం పట్ల భారత త్రివిధ దళాలకు మాజీ ఎంపీ నామ అభినందనలు

**–17వ లోక్ సభలో నే పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయాలని కేంద్రాన్ని కోరా - మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



పహల్గామ్ దాడి అనంతరం ఉగ్ర నిర్మూలన లక్ష్యంగా దేశ భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాడుతున్న భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్) ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరవలేమని ఈ సందర్భంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవటం పట్ల భారత త్రివిధ దళాలుకు అభినందనలు తెల్పుతూ బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. బుధవారం తెల్లవారుజామున భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా మళ్లీ ఒకసారి భారత పౌరులకు భద్రత కల్పించేందుకు సైన్యం ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రపంచానికి చూపించిందని కొనియాడారు. ఈ విజయవంతమైన ఆపరేషన్ను అభినందిస్తూ భారత సైనికులకు నామ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత పదిహేడవ లోక్ సభలో చారితాత్మక ది జమ్మూ & కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ సవరణ బిల్ లోక్ సభ లో ప్రవేశపెట్టినప్పుడు తమ నాయకుడు కేసీఆర్ సూచనలకు అనుగుణంగా నాడు బిఆర్ఎస్ లోక్ సభ ఫ్లోర్ లీడర్ గా ఆ బిల్లుకు మద్దతు తెల్పడం తో పాటు పీఓకే ను ఇండియన్ కాశ్మీర్ గా చేయండని నాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

**–తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.**

**–భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**




భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం జానకిపురం, రామాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్ధం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా జానకిపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యల కు సంబంధించి 100, రామాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 45 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురువారం-08- మే 2025

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## ఏసిపి మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళులర్పించిన డిసిసి డైరెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ ఏసిపి బానోత్ నందిరామ్ మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) అనారోగ్యంతో బుధవారం నాడు వారి స్వస్థలం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మరణించారు. వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు ప్రశాంతత చేకూరాలని, వారి కుమారులు భాను శ్రీను బానోత్ రాములు బానోతు లచ్చిరాం, బానోత్ నందిరాం ల కుటుంబాలను రామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్నతల్లి లేని లోటు కుటుంబానికి ఎంతో తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని మల్లి బాబు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, బానోతు లచ్చిరాం, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, భూక్యా వీరన్న, ధరావత్ రవి, బానోత్ లక్ష్మ, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు







## విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలి...

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.
బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలల పై సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఉపాధ్యాయులను మండలంలో ఎప్పటికప్పుడు అడ్జస్ట్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
పాఠశాలల్లో చేపట్టవలసిన పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని హెడ్ మాస్టర్ లకు సూచించారు. బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలకు వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాలు, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.
ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తాయని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 15 నాటికి విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్డేట్ చేయాలని, ఈ ప్రక్రియ ను జిల్లా విద్యా శాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదులు అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కే. రవి కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్ రామకృష్ణ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ హెడ్మాస్టర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీలు, ఏ.పి.ఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు అండగా ఉందాం..

- గ్రామ, పట్టణాల్లో హెచ్‌బీఏ2 టెస్ట్‌లు
- సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం
- ముఖ్య అతి థిగా పాల్గొన్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, ఏసీపీ నర్సయ్య

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**





తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు అండగా ఉంటాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దని, ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అందిస్తాం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని ఖమ్మంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతిబాయి మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే చిన్నారులను చూస్తున్నామని ఎక్కువమంది బాధపడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలతో పాటు గ్రామాలు, పట్టణాల్లో కూడా తలసేమియాతో బాధపడే వారు ఎంతమంది ఉన్నారని ప్రభుత్వం తరుపున సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారికి మందులు, ట్రీట్‌మెంట్ ఇస్తామని పేర్కొన్నారు. తాను 201819లో ఏడాది గల తలసేమియా పిల్లలను చూశానని పిల్లలు మంచిగా ఎదిగారని సంతోషంగా ఉందన్నారు. తలసేమియా పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురికావద్దని ఎటువంటి సహకారం కావాలన్నా తాను అందిస్తానని చెప్పారు. తలసేమియా పాజిటివ్ ఉన్న వారు తలసేమియా లేని వారిని వివాహం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇద్దరికి పాజిటివ్ ఉంటే పిల్లల్ని కనకుండా ఉండటమే మంచిదన్నారు. తలసేమియా పిల్లలు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏమీ కాదనే విధంగా ప్రవర్తించాలన్నారు. తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీఎంహెచ్‌వో అభినందించారు. ఏఆర్ ఏసీపీ ఎన్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. చిన్నారులకు దాతలు అందిస్తున్న సహకారం వారి గొప్ప మనుసును చాటుకుంటుందన్నారు. ఒలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీఈవో జి.భారవి మాట్లాడుతూ.. తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. చిన్నారులకు ఎల్లప్పుడు అండగా ఉంటూ సంకల్ప సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతానని తెలిపారు. ఈ సందర్భంగా జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కెటగిరిలో ఆల్ఇండియా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్‌ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## కులదూషణలు చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**

మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన ఒగ్గుల రాజ్‌కుమార్ అనే వ్యక్తిపై కులపేరుతో దూషణలు చేసి, దాడికి పాల్పడ్డ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది.
గ్రామానికి చెందిన బొల్లెద్ల రంగారెడ్డి భూమిలోని కొంత మట్టిని తీసుకెళ్లేందుకు రాజ్‌కుమార్, రంగారెడ్డితో గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుకుని కొంత నగదు చెల్లించాడు. అయితే, కొన్ని కారణాల వల్ల ఒప్పుకున్న మొత్తం మొత్తాన్ని ఇవ్వలేకపోయినట్టు సమాచారం.ఈ నేపథ్యంలో రంగారెడ్డి, అతని కుమారుడు రోహిత్‌రెడ్డి కలిసి రాజ్‌కుమార్ ఇంటికి వెళ్లి, అతనిపై కులపేరుతో దూషణలు చేసి, శారీరక దాడికి పాల్పడి అవమానపరిచినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

## సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటు

- నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



గంగారం మాజీ సర్పంచ్,సత్తుపల్లి నియోజకవర్గం జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటు అని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నగర కాంగ్రెస్ తరపున సంతాపం ప్రకటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ...పార్టీ అభివృద్ధికి వారు చేసిన సేవలు ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం
- రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**





ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌళిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందు 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే, తాను కొట్లాడి 35 లక్షలు ఇప్పించానని మంత్రి అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు.
విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రఘునాథ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు.
కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు.
నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని, ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు.
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.
బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలో లిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించుకుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు.
అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు. అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేటబల్లెపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలి

- ఎంపిక ప్రక్రియలో నిబంధనల మేరకు అత్యంత పారదర్శకను పాటించాలి
- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ అన్నారు. బుధవారం హనుమకొండ కుడా కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

జిల్లాలోని గ్రామాల, గ్రేటర్ వరంగల్ నగరంలోని వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పాటిస్తున్న వేరిఫికేషన్ ప్రక్రియ, అర్హులు, అనర్హుల జాబితాను ఎలా గుర్తిస్తున్నారు, ఇండ్ల నిర్మాణం ఎలా జరుగుతుంది, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయి, తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి.గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఉన్న డేటా తో వెరిఫికేషన్ క్షేత్ర స్థాయిలో సరిచూసుకున్న తరువాతనే నియోజక వర్గ నోడల్ అధికారి ద్వారా జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపాలన్నారు. పైలట్ గ్రామాలలో ఇప్పటి వరకు ఇండ్లు ప్రారంభం కాని వారి స్థానంలో ఇతర గ్రామానికి చెందిన వారిని ఎంపిక చేస్తామన్నారు. వర్ధన్నపేట పరిధిలో పలు ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెరిఫికేషన్ అధికారి చెప్పడంతో హౌసింగ్ ఎండీ గౌతమ్ అభినందనలు తెలిపారు. లబ్ధిదారు వేగంగా ఇల్లు నిర్మాణంలో స్లాబ్ పూర్తి చేసుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ప్రాతిపాదికగా తీసుకోవాలని వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. లబ్ధిదారుడు సరసమైన ధరలో దశలవారీగా ఇండ్ల నిర్మాణం చేసుకునేలా ప్రతి దశలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని అన్నారు.

ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నియమించబడిన ఏఈ లను ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించాలని, ఆ తదుపరి త్వరలో నగరంలో చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో అనర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే ఇందిరమ్మ కమిటీ దృష్టికి తీసుకెళ్లి, ఆ తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న దృష్ట్యా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామగ్రి ఖర్చులు భారం కాకుండా ఉండేందుకు మాట్లాడనున్నట్లు తెలిపారు. కార్మిక శాఖ అధికారులు, మండలాల తాపీ మేస్త్రి సంఘాలతో త్వరలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెరిఫికేషన్ లో అర్హులు, అనర్హుల జాబితాను సరిచూసుకోవాలన్నారు.వరంగల్ జిల్లాతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అంతకుముందు గ్రేటర్ వరంగల్ పరిధిలోని సోమిడి, వడ్డేపల్లి, దేశాయిపేట ప్రాంతాల్లో వేరిఫికేషన్ అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎండి విపి గౌతమ్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పారదర్శక నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఇందిరమ్మ ఇండ్ల చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, రవీందర్ నాయక్, నియోజకవర్గ నోడల్ అధికారులు, వెరిఫికేషన్ అధికారులు తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం

హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:




హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వేసవికాలం వేడిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రజలకు తాగునీరు, తాత్కాలిక విశ్రాంతి లభించేలా చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తీవ్ర వేడి నుంచి ఉపశమనం కలిగించేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

వేసవిలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చిన్నచిన్న సేవలు కూడా ఎంతగానో ఉపశమనం కలిగిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

చలివేంద్ర ప్రారంభ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





## దేశవ్యాప్తంగా పలు ఎయిర్ పోర్టులు

# మూసివేత..!

ఆపరేషన్ సిందూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్ఎమొహమ్మద్, లష్కరేఎతోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడిరది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది.పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడిరది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఆపరేషన్ సింధూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్ఎమొహమ్మద్, లష్కరేఎతోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడిరది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..సరిహద్దులకు సమీపంలో ఉన్న జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల ఎయిర్‌పోర్టులను కూడా తాత్కాలికంగా మూసివేశారు. ఈ విమానాశ్రయాల ద్వారా వెళ్లే విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పాకిస్తాన్‌పై భారతదేశం వైమానిక దాడి చేసిన నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన ప్రయాణీకులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. దీని ప్రకారం ఈరోజు మధ్యాహ్నం 12 గంటల వరకు దేశవ్యాప్తంగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు చేశారు.. ఇండిగో, స్పైస్ జెట్ ఎయిర్‌లైన్స్ కూడా తమ విమానాలను రద్దు చేసుకున్నాయి. తదుపరి ప్రకటన వచ్చేవరకు ఉత్తర భారతదేశంలోని విమానాశ్రయాలు మూసివేయబడతాయని ప్రకటించాయి. పాకిస్తాన్ పిఓకెలోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడుల తర్వాత ఎయిర్ ఇండియా, ఇండిగో ఎయిర్‌లైన్స్, స్పైస్ జెట్ ప్రయాణీకులకు ముఖ్య ప్రకటన చేశాయి.. సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా ఎయిర్‌లైన్స్ ప్రయాణీకులు విమానాశ్రయానికి చేరుకోవటానికి ముందుగానే ఈ ప్రకటన గమనించాలని అభ్యర్థించింది. ఈ మేరకు బికనీర్, శ్రీనగర్, జమ్మూ, అమృత్సర్, లేహ్, చండీగఢ్, ధర్మశాల సహా అనేక నగరాలకు విమానాలు రద్దు చేసినట్టుగా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రకటించారు.

## జీఎస్టీ లేకుండా దుబాయ్ రేట్లకు

# చీప్‌గా బంగారం ఎలా కొనాలి ?

హైదరాబాద్‌లో 22 క్యారెట్ బంగారం తులం ధర ఇటీవల కొండెక్కిన సంగతి తెలిసిందే. రూ. లక్షకు చేరువై తిరిగి పెరుగుతూ తగ్గుతూ ఊగిసలాడుతోంది. ఆభరణాల కొనుగోలు సమయంలో మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ, తరుగు ఛార్జీలు కలిసి మొత్తం ఖర్చును మరింత పెంచుతాయి. భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి కాదు, సంస్కృతి, సంప్రదాయాలతో లోతుగా ముడిపడిన భాగం. ముఖ్యంగా మహిళలు పండుగలు, వివాహాలు, శుభ సందర్భాలలో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసి ధరించడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ సాంప్రదాయం బంగారం డిమాండ్‌ను ఎప్పటికీ ఉన్నత స్థాయిలో ఉంచుతుంది. అయితే, భారత్‌లో బంగారం ధరలు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. దుబాయ్‌లో బంగారం కొనుగోలు చేయడం భారతీయులకు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది, ఎందుకంటే అక్కడ బంగారం స్వచ్ఛత ఉన్నతంగా ఉండడమే కాకుండా ధరలు రీజనబుల్ గా తక్కువగా ఉంటాయి. అదనంగా, దుబాయ్‌లో బంగారం కొనుగోలుపై పన్నులు లేకపోవడం, దిగుమతి సుంకాలు అవసరం లేకపోవడం, పోటీతత్వం వల్ల అందించే ఆఫర్లు



దీనిని మరింత లాభదాయకంగా చేస్తాయి. ఈ కారణాల వల్ల చాలా మంది దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తారు, కొందరు చట్టవిరుద్ధ మార్గాలను కూడా ఎంచుకుంటారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సీబీఐసీ) నిబంధనల ప్రకారం, దుబాయ్‌లో 6 నెలలకు పైగా నివసించిన వ్యక్తులు కస్టమ్స్ డ్యూటీ చెల్లించి 1 కిలో వరకు బంగారాన్ని తమ బ్యాగేజీలో తీసుకురావచ్చు. ఈ పరిమితిని దాటితే, బంగారం సుంకం చెల్లించినదిగా (డ్యూటబుల్ గోల్డ్) నిరూపించి, రెడ్ ఛానెల్ ద్వారా కస్టమ్స్ విధానాలను పాటించాలి. ప్రస్తుతం భారత్‌లో బంగారం దిగుమతి సుంకం 6% గా ఉంది, దీనిని కొందరు తప్పించుకునేందుకు స్మగ్లింగ్‌కు ప్రయత్నిస్తారు, ఇటీవల కన్నడ నటి రన్యా రావు 14 కిలోల బంగారంతో బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన సంఘటన దీనికి ఉదాహరణ. కస్టమ్స్ సుంకం చెల్లించకుండా కూడా కొంత పరిమాణంలో బంగారం తీసుకురావచ్చు, అయితే దీనికి నిర్దిష్ట పరిమితులు ఉన్నాయి. పురుషులు రూ. 50,000 విలువ కలిగిన 20 గ్రాముల వరకు బంగారాన్ని (బార్లు లేదా నాణేల రూపంలో) తీసుకురావచ్చు. మహిళలు రూ. 1 లక్ష విలువ కలిగిన 40 గ్రాముల వరకు బంగారాన్ని (ఆభరణాలు, బార్లు లేదా నాణేల రూపంలో) వ్యక్తిగత వినియోగం కోసం తీసుకురావచ్చు. 15 ఏళ్ల లోపు పిల్లలు కూడా 40 గ్రాముల వరకు బంగారాన్ని (నగలు లేదా బహుమతుల రూపంలో) సుంకం లేకుండా తీసుకురావచ్చు. అయితే, కస్టమ్స్ అధికారులు బంగారం కొనుగోలు వివరాలు, రసీదులు, పిల్లల విషయంలో తల్లిదండ్రుల గుర్తింపు వంటి డాక్యుమెంట్లను పరిశీలిస్తారు. దుబాయ్ నుంచి బంగారం తెచ్చేటప్పుడు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించడం ముఖ్యం. హాల్‌మార్క్ ఉన్న బంగారాన్ని కొనుగోలు చేయడం, కొనుగోలు రసీదులను సురక్షితంగా ఉంచడం అవసరం. స్మగ్లింగ్ వంటి అక్రమ మార్గాలు చట్టపరమైన ఇబ్బందులు, జరిమానాలు లేదా జైలు శిక్షకు దారితీయవచ్చు. బంగారం కొనుగోలు సమయంలో దుబాయ్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్లు, సీజనల్ డిస్కౌంట్లను వినియోగించుకోవడం ద్వారా ఖర్చును మరింత తగ్గించుకోవచ్చు. ఈ నిబంధనలను గమనిస్తూ, సరైన ప్రణాళికతో దుబాయ్ నుంచి బంగారం తెచ్చుకోవడం ఆర్థికంగా, సాంస్కృతికంగా లాభదాయకంగా ఉంటుంది.


# ఎలక్ట్రిక్ కారు కొనాలనుకునేవారికి బెస్ట్ ఆప్షన్లు..

మన దేశంలో ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ పెరుగుతోంది. నెమ్మదిగా పర్యావరణ హిత వాహనాలు తమ ముద్ర వేస్తున్నాయి. అనేక రకాల మోడళ్లు మన దేశంలో అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ పెట్రోల్ డీజిల్ వాహనాల ధరలు పెరుగుతుండటం, వాటి మెయింటెనెన్స్ అధికమవడంతో పాటు పెట్రోల్ రేట్లు కూడా భారీ పెరగడంతో అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గుచూపుతున్నారు. చాలా మంది ఈ కార్లపై అనేక రకాల సందేహాలు వ్యక్తపరుస్తున్నప్పటికీ వాటి సేల్స్ మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. అందుకు ప్రధాన కారణం అవి మెయింటెనెన్స్ ఫ్రీ కావడంతో పాటు పూర్తి పర్యావరణ హితం కావడమే. అయితే వీటి ధరలు కాస్త ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే రూ. 10లక్షల లోపు కూడా మంచి బ్రాండ్ ఎలక్ట్రిక్ కార్లు అందుబాటులో



ఉన్నాయి. వాటిల్లో టాటా మోటార్స్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ వంటివి ఉన్నాయి. భారతదేశంలో అత్యంత చవకైన ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్ ఈవీ. ఇది రూ. 7 లక్షల (ఎక్స్‌షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. దీనిలో బ్యాటరీయాజ్ఎసర్వీస్ (బీఏఏఎస్) ఎంపికతో వస్తుంది. ఇది మరింత సరసమైనదిగా చేస్తుంది. ఎంజీ కామెట్ ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఇది నగర ట్రాఫిక్ లో ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. అంతేకాక రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎక్కువ ఇబ్బంది లేకుండా పార్క్ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఈవీ హైవే డ్రైవింగ్‌కు తగినది కానప్పటికీ, నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి బెస్ట్ ఎంపికగా ఉంటుంది. క్యాబిన్ లోపల ఉన్న అనేక రకాల అప్ గ్రేడెడ్ ఫీచర్లు ఉంటాయి. ఇవి ఈ కారును మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. ఈ కారు భారతదేశంలో రెండవ అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ కారు. అలాగే ఇది దేశంలోనే అత్యంత సరసమైన టాటా ఎలక్ట్రిక్ కారు కూడా. ఇది రూ. 7.99 లక్షల (ఎక్స్‌షోరూమ్) ప్రారంభ ధరకు అందుబాటులో ఉంది. టాటా టియాగో ఈవీ ఒక కాంపాక్ట్ డిజైన్‌తో వస్తుంది. ఇది నగరంలో, చుట్టుపక్కల రోజువారీ ప్రయాణానికి ఉద్దేశించిన సరసమైన, డబ్బుకు విలువైన ఈవీ కోసం చూస్తున్న వినియోగదారులకు ఆచరణాత్మక ఎలక్ట్రిక్ కారుగా ఉండటానికి వీలు కల్పిస్తుంది. టియాగో ఈవీ ఒకే చార్జ్‌పై 315 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలుగుతుంది. టాటా పంచ్ ధర వాస్తవానికి రూ. 10 లక్షల స్లాబ్ కింద లేద. కానీ ఈ ఎలక్ట్రిక్ కాంపాక్ట్ ఎస్‌యూవీ బేస్ వేరియంట్ ధర రూ. 9.99 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా ఉంది. ఇది సాంకేతికంగా టియాగో ఈవీ, కామెట్ ఈవీలతో సమానంగా ఉంటుంది. పంచ్ ఈవీ గత రెండు నెలలుగా దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఎలక్ట్రిక్ కారు కూడా ఇదే కావడం విశేషం. ఇది రెండు బ్యాటరీ ప్యాక్ ఎంపికలలో లభిస్తుంది. అవి 25 కేడబ్ల్యూహెచ్, 35కేడబ్ల్యూహెచ్. కాగా 25కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 265 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది మరియు 35 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ఒకే చార్జ్‌పై 365 కిలోమీటర్ల రేంజ్ ని అందిస్తుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# కీర దోస తిన్నాక వీటిని తిన్నారంటే..


ఏడాది పొడవునా మార్కెట్లో లభించే అద్భుత ఆహారం కీర. వేసవిలో కీరదోస తినడం శరీరానికి చాలా మంచిది. ఇందులో దాదాపు 95% నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోస ఏడాది పొడవునా మార్కెట్లో లభించే అద్భుత ఆహారం. వేసవిలో కీరదోస తినడం శరీరానికి చాలా మంచిది. ఇందులో దాదాపు 95% నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోస వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని తప్పుడు మార్గంలో తినడం శరీరానికి లభం కన్నా హానికరం అధికమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కీరదోసలో పొటాషియం, మాంగనీస్, కాల్షియం, భాస్వరం, విటమిన్లు ఎ, బి, సి, కె వంటి పోషకాలు ఉంటాయి. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా దీనిని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. కీరదోస వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని తిన్న తర్వాత పాలు తాగడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు వస్తాయి. అలాగే కీరదోస తిన్న తర్వాత నారింజ, నిమ్మకాయలు, ద్రాక్ష వంటి పండ్లు తినడం మంచిది కాదు. దీనివల్ల కడుపులో గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. అరటిపండ్లు, కీరదోస రెండూ తినడం వల్ల చలిగా అనిపించవచ్చు. లేదా కీరదోస తిన్న వెంటనే అరటిపండ్లు తినడం మంచిది కాదు. దీనివల్ల జలుబు వచ్చే అవకాశం పెరుగుతుంది. కడుపులో శ్లేష్మం ఏర్పడుతుంది. కీరదోస తిన్న వెంటనే నీరు తాగటం కూడా మంచిదికాదు. ఎందుకంటే కీరదోసలో దాదాపు 95 శాతం నీరు ఉంటుంది. అందువల్ల కీరదోస తిన్న తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి.

# ఆ సమయంలో భరించలేని కడుపు నొప్పి వేధిస్తుందా?




చాలా మంది అమ్మాయిలకు పీరియడ్స్ సమయంలో భరించలేనంత కడుపు నొప్పి వేధిస్తుంది. అంతేకాకుండా పీరియడ్స్ సమయంలో శరీరాలలో అనేక సమస్యలు కూడా తలెత్తుతాయి. అలాంటి సమయాల్లో వచ్చే సమస్యల్లో ఒకటి గ్యాస్ సమస్యలు.  చాలా మంది అమ్మాయిలకు పీరియడ్స్ సమయంలో భరించలేనంత కడుపు నొప్పి వేధిస్తుంది. అంతేకాకుండా పీరియడ్స్ సమయంలో శరీరాలలో అనేక సమస్యలు కూడా తలెత్తుతాయి. అలాంటి సమయాల్లో వచ్చే సమస్యల్లో ఒకటి గ్యాస్ సమస్యలు. చాలా మందికి ఋతుస్రావం ప్రారంభమయ్యే రెండు రోజుల ముందు లేదా ఋతుస్రావం సమయంలో శరీరం అసౌకర్యంగా అనిపించడం, కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అయితే కొన్ని ఆహారాలు తినడం వల్ల ఈ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. పీరియడ్స్ సమయంలో బాదం తినవచ్చు. ఇందులో మెగ్నీషియం ఉంటుంది. ఇది అపానవాయువు, గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. అలాగే దిగువ ఉదర కండరాలలో ఉద్రిక్తతను తగ్గిస్తుంది. అవకాడో, చిలగడదుంప, పాలకూర, అరటిపండ్లు వంటి కూరగాయలు, పండ్లు పీరియడ్స్ సమయంలో గ్యాస్ సమస్యలను తగ్గిస్తాయి. శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా కలిగిన పండ్లు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఫలితంగా శరీరంలో సోడియం పేరుకుపోదు. కడుపు ఉబ్బరం కూడా ఉండదు. పీరియడ్స్ సమయంలో అల్లం టీ తాగడం వల్ల వివిధ జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. గ్యాస్ సమస్య తలెత్తదు. కానీ అల్లం టీ మాత్రమే కాదు, పుదీనా ఆకుల టీ కూడా తాగవచ్చు. ఇది పీరియడ్స్ సమయంలో గ్యాస్ సమస్యలను నివారించడానికి కూడా సహాయపడుతుంది. పీరియడ్స్ సమయంలో లేదా ముందు డార్క్ చాక్లెట్ నుంచి ఆపిల్,వివిధ బెర్రీల వరకు ఏదైనా తినవచ్చు. ఇవి గ్యాస్ సమస్యలను నివారించడానికి సహాయపడతాయి. పీరియడ్స్ సమయంలో ఓట్స్ వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు కూడా తినవచ్చు. అప్పుడు మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు ఉండవు.

# తల్లి పాలల్లో అద్భుత ఔషధ గుణాలు..



ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరూ టీవీ, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు చూడటం వల్ల కంటి ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది. అందువల్ల కంటి నొప్పి, వాపు మొదలైన సమస్యలు పెరుగుతున్నాయి. శరీరంలో టాక్సిన్స్ లేదా చెడు రక్తం అధిక స్థాయిలో ఉన్నప్పుడు కొంతమందికి కళ్ళు చీముతో నిండిపోతాయి. శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. కానీ దాని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంత సులభం కాదు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో ప్రతి ఒక్కరూ టీవీ, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు చూడటం వల్ల కంటి ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది. అందువల్ల కంటి నొప్పి, వాపు మొదలైన సమస్యలు పెరుగుతున్నాయి. శరీరంలో టాక్సిన్స్ లేదా చెడు రక్తం అధిక స్థాయిలో ఉన్నప్పుడు కొంతమందికి కళ్ళు చీముతో నిండిపోతాయి. దీనివల్ల విపరీతమైన నొప్పి, వాపు వస్తుంది. దీనినే కురు అంటారు. ఈ రకమైన కంటి సంబంధిత సమస్యలను నివారించడానికి రకరకాల ముందులు వాడుతుంటారు. వీటన్నింటికి బదులుగా కంటి సమస్యలను నివారించడానికి తల్లి పాలను ఉపయోగించవచ్చు. ఇది మీలో చాలా మందికి ఆశ్యర్యాన్ని కలిగించవచ్చు. కానీ అది నిజం. ఎక్కువ ఆసుపత్రులు, రవాణా సౌకర్యాలు లేని కాలంలో తలెత్తే ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి మన పూర్వికులు ఎక్కువగా ఇంటి నివారణలను ఆశ్రయించేవారు. అవి ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఆరోగ్య సమస్యకు పరిష్కారాన్ని అందించేవి. కానీ ఇప్పుడు వివిధ రకాల మందులు సులభంగా అందుబాటులో వచ్చాయి. దీంతో ఎవరూ ఈ ఇంటి నివారణలను ఉపయోగించడం లేదు. ముఖ్యంగా తల్లి పాలలో కూడా అనేక ఔషధ గుణాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివి. కానీ ఇది పిల్లలకు మాత్రమే కాకుండా కొన్ని ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూడా ఉపయోగపడతాయి. దీని ఔషధ గుణాలు కంటి సమస్యలను తక్షణమే నయం చేసే శక్తిని కలిగి ఉంటాయి. కంటి నొప్పి, దురద, మంట, కన్ను ఎర్రబడటం, కంటి ఇన్ఫెక్షన్లు వంటి వివిధ కంటి సంబంధిత సమస్యలను నివారించడానికి తల్లి పాలను ఉపయోగించవచ్చు. వీటిని కంటిలోకి పోయడం వల్ల ఈ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కంటిలో ఐదు లేదా ఆరు చుక్కలు వేయడం వల్ల కంటి సమస్యలు తొలగిపోతాయి. అయితే ఈ ఇంటి నివారణను ప్రయత్నించే ముందు వైద్యుడిని సంప్రదించడం మాత్రం మర్చిపోకూడదు. ఇలా చేసిన తర్వాత కూడా కంటి నొప్పి లేదా మంట తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చర్మంపై ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?



మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన అవయవం. శరీరం నుండి ఆహారం, నీరు, విషాన్ని ఫిల్టర్ చేయడానికి కాలేయం పనిచేస్తుంది. కాలేయానికి హాని కలిగించే పదార్థాలను తినడం, త్రాగడం వల్ల కాలేయం పనితీరుపై ప్రభావం చూపుతుంది. దీని ప్రభావం మొత్తం శరీరంపై కనిపిస్తుంది. ముఖ్యంగా చర్మంపై ప్రభావం కనిపిస్తుంది.. చర్మంపై సాలెగూడు లాంటి దురద దద్దుర్లు కనిపిస్తాయి. కాలేయాన్ని సురక్షితంగా ఉంచడానికి నిపుణులు ఏం చెబుతున్నారు. కాలేయం మన మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. కాలేయంలో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే, దాని ప్రభావం మొత్తం శరీరంపై కనిపిస్తుంది. కొన్నిసార్లు ఈ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. లివర్ ఇన్ఫెక్షన్ చర్మంపై కూడా చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. కాలేయ సంక్రమణ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సను పొందాలి.. కాలేయ ఇన్ఫెక్షన్ పెరిగితే, అనేక తీవ్రమైన వ్యాధులు మిమ్మల్ని చుట్టుముట్టవచ్చు. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, చర్మంపై కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను తేలికగా తీసుకోకూడదంటున్నారు వైద్య నిపుణులు.. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే చర్మంపై ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే, అనేక చర్మ సంబంధిత వ్యాధులు వస్తాయి. చర్మంపై ఎర్రటి దద్దుర్లు రావడంతో పాటు, అవి దురదను కూడా కలిగిస్తాయి. శరీరంలో ఎక్కడైనా దురద ఎక్కువసేపు కొనసాగితే, కాలేయాన్ని ఖచ్చితంగా తనిఖీ చేయాలి. చర్మం దురదను ఎక్కువసేపు నిర్లక్ష్యం చేస్తే, అది తీవ్రమైన కాలేయ వ్యాధికి దారితీస్తుంది. దీనితో పాటు, కామెర్లు కూడా సంభవించవచ్చు. కాలేయ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయి. వీటిలో హెపటైటిస్  లివర్ సోరియాసిస్ కూడా ఉన్నాయి. కాలేయం ఒకే సమయంలో బహుళ పాత్రలను పోషిస్తుంది. ఆహారం, నీరు, విష పదార్థాలను ఫిల్టర్ చేసి తొలగించడానికి ప్రత్యేకంగా పనిచేస్తుంది. ఈ విధుల్లో ఏదైనా ఆటంకం ఏర్పడితే, దాని ప్రభావాలు చర్మంపై కనిపించడం ప్రారంభిస్తాయి. కాలేయ పనితీరు తగ్గినప్పుడు, చర్మంపై దురదతో కూడిన దద్దుర్లు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మంపై పాచెస్ లాగా కనిపించే దద్దుర్లు కూడా ఉంటాయి. ఇది శరీరంలో ఎక్కడైనా జరగవచ్చు. ఇవి నిరంతరం దురదకు కారణమవుతాయి. ఈ మొటిమలను గీకడం ద్వారా, అవి పెరిగి పెద్ద ప్రదేశంలో వ్యాపిస్తాయి. ఈ వ్యాధి కాలేయం పనితీరు తగ్గడం వల్ల వస్తుంది. కాలేయానికి చికిత్స చేయకపోతే ఈ వ్యాధి పూర్తిగా తగ్గదు. చర్మంపై అలెర్జీ లేదా దురద దద్దుర్లు ఉంటే, వాటికి చికిత్స చేయించుకోవడంతో పాటు, మీ కాలేయాన్ని కూడా తనిఖీ చేయించుకోండి. దీనితో పాటు, మీ దినచర్య, ఆహారాన్ని మార్చుకోండి. మీ ఆహారంలో వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని నివారించండి. మద్యం, పొగాకు సేవించడం మానేయండి. దీనితో పాటు, కాకరకాయ, లీక్స్, జిన్సెంగ్, పుదీనా, మొక్కజొన్న, కూరగాయలు లాంటివి ఆహారంలో చేర్చుకోండి. దీనితో పాటు, శరరీరాన్ని డీహైడ్రేషన్ బారిన పడనివ్వకండి.. తగినంత నీరు త్రాగుతూ ఉండండి. దీనితో పాటు, మీ దినచర్యను క్రమబద్ధీకరించుకోండి.. వ్యాయామం చేయండి.




# క్యాన్సర్‌కి ఈ పండు దివ్యౌషధం..!

స్టార్ ఫ్రూట్ గురించి ఎప్పుడైనా విన్నారా? దీనిని స్టార్ ఫ్రూట్, కారాంబోలా, కరంబల, కరిమడల్, కమరద్రాక్షి, నక్షత్ర హులి వంటి రకరకాల పేర్లతో కూడా పిలుస్తారు. ఈ పండు శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా (అవెర్రోవా కారాంబోలా). ఇది ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. ఈ పండు ఎక్కువగా ఉష్ణమండలంలో పండుతుంది. మీరు స్టార్ ఫ్రూట్ గురించి ఎప్పుడైనా విన్నారా? దీనిని స్టార్ ఫ్రూట్, కారాంబోలా, కరంబల, కరిమడల్, కమరద్రాక్షి, నక్షత్ర హులి వంటి రకరకాల పేర్లతో కూడా పిలుస్తారు. ఈ పండు శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా ( అవెర్రోవా కారాంబోలా). ఇది ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. ఈ పండు ఎక్కువగా ఉష్ణమండలంలో పండుతుంది. మైదానాలు, కొండ ప్రాంతాలలో కనిపిస్తుంది. ఇది తినడానికి పుల్లగా ఉన్నప్పటికీ, దీనితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. స్టార్‌ఫ్రూట్.. యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్న పండు. ఇందులో ఫ్లేవనాయిడ్లు, ప్రోయాంతోసైనిడిన్స్, బీటాకెరోటిన్, గాలిక్ ఆమ్లం ఉంటాయి. ఈ విధంగా యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల సహజంగానే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రెండు ప్రయోజనాలు గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. స్టార్ ఫ్రూట్ పోషకాలతో సమృద్ధిగా ఉండే పండు. దీని ఫైబర్ కంటెంట్ జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ప్రేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు ఇంధనంగా పనిచేస్తుంది. ఇది ఆరోగ్యకరమైన పేగు నిర్వహణకు సహాయపడుతుంది. అందువల్ల ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు తీసుకోవడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్, ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ (%Iదీణ%) వంటి జీర్ణ రుగ్మతల నుంచి రక్షణ పొందవచ్చు. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. కణాల నష్టం నుంచి రక్షిస్తుంది. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల రొమ్ము, అన్నవాహిక, గ్యాస్ట్రిక్, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, ప్రోస్టేట్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, క్యాన్సర్ కారకాల నుంచి కణజాలాలను రక్షిస్తుందని పరిశోధనలో తేలింది. సాధారణంగా వయోజన మహిళలు,పురుషులు రోజుకు వరుసగా 75 నుంచి 90 మి.గ్రా విటమిన్ సి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రాము. ఇది క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

# బెల్లం అన్నంతో బోలెడు లాభాలు..



చాలా మంది స్వీట్స్ తినేందుకు ఇష్టపడుతూ ఉంటారు. ఇలా తినడం అస్సలు మంచిది కాదు..కానీ, స్వీట్ అంటే ఇష్టపడేవారు క్రమం తప్పకుండా బెల్లం అన్నం తింటే అద్భుతమైన ప్రయోజనాలు పొందుతారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజు భోజనం చేశాక ఒక చిన్న బెల్లం ముక్కను నోట్లో వేసుకుంటే జీర్ణ సమస్యలతో పాటు..శరీరంలో అనేక రోగాలను దూరం చేస్తుందని చెబుతున్నారు. బెల్లంలో శరీరానికి అవసరమయ్యే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడానికి బెల్లం అద్భుతమేలు చేస్తుంది. బరువు తగ్గడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో బెల్లం ఎంతగానో ఉపయోగపడుతుంది. బెల్లం తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే వ్యర్థాలను బయటకు తోసేస్తుంది. బెల్లాన్ని ఉపయోగించి చేసే తీపి వంటకాలలో బెల్లం అన్నం కూడా ఒకటి. బెల్లం అన్నం తింటే శరీరానికి తగిన మోతాదులో శరీరానికి ఐరన్ లభిస్తుంది. ఇందులో కాల్షియంతో పాటు ఇతర పోషకాలు లభిస్తాయి. ఇవి ఎముకల సమస్యల నుంచి విముక్తి కలిగిస్తాయి. అలాగే ఈ బెల్లం అన్నం తింటే హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. బెల్లం అన్నం తింటే అందులో ఉండే పొటాషియం శరీరానికి లభించి.. రక్తపోటును నియంత్రిస్తుంది. ప్రతి రోజూ ఒక చిన్న ముక్క బెల్లం తిన్న కూడా దాని ఫలితం ఉంటుంది. అలసట తగ్గుతుంది. తక్షణ శక్తి లభిస్తుంది. శరీరంలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కీళ్లనొప్పులు, జాయింట్ పెయినస్‌తో బాధపడుతున్న వారికి బెల్లం, బెల్లం అన్నం తరచూ తీసుకోవటం మంచిది. ఇందులో కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల ఎముకలు బలంగా ఆరోగ్యంగా మారతాయి. బెల్లంలోని గుణాలు జాయింట్ పెయిన్స్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో బెల్లం అన్నం తినటం వల్ల శరీరానికి అవసరమైన ఫాస్ఫరస్ శక్తి ఉత్పత్తికి దోహదం చేస్తుంది. అలాగే బెల్లంలో లభించే మాంగనీస్, జింక్, రాగి అనేక రకాల అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే ఈ బెల్లం అన్నం తినేవారు అతిగా తినకపోవడం చాలా మంచిది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు బెల్లం అన్నం తికపోవడం చాలా మంచిది.



# వీరమల్లుకున్న ఇరకాటం అదొక్కటే

షూటింగ్ అయిపోయింది ఇంకే టెన్షన్ లేదని హరిహర వీరమల్లు వెంటనే రిలాక్స్ అవ్వడానికి లేదు. ఎందుకంటే అసలైన సవాల్ విడుదల రూపంలో ఉంది. అమెజాన్ ప్రైమ్ తో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం మే 30 థియేటర్ రిలీజ్ జరిగిపోవాలి. అదే జరిగితే టీమ్ మీద విపరీతమైన ఒత్తిడి నెలకొంటుంది. ఎందుకంటే ఇరవై రెండు రోజుల్లో హైప్ మార్చేయడం అంత సులభం కాదు. ప్రేక్షకుల సంగతేమో కానీ అసలు అభిమానుల్లోనే సినిమా మీద హైప్ పెద్దగా లేదు. అసలు కంటెంట్ ఎక్స్ ట్రాడినరిగా ఉందని, ట్రైలర్ చూశాక అందరి అభిప్రాయాలు మారిపోతాయని టీమ్ అంటోంది. దానికీ డేట్ ఫిక్స్ చేయాలి.ఒకవేళ ప్రైమ్ కనక వాయిదాకు ఒప్పకుంటే జూన్ 12 విడుదల చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం ప్లాన్. ఇవాళ ముంబైలో దీనికి సంబంధించి చర్చలు జరగబోతున్నట్టు సమాచారం. ఫ్యాన్స్ కోరుకుంటున్నది కూడా ఇదే. మే 30 ఇప్పడున్న పరిస్థితుల్లో అంత సేఫ్ కాదు. పైగా సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం ఎప్పుడు ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో అంతు చిక్కడం లేదు. అలాంటప్పుడు ఇంకొంచెం లేట్ కావడం మంచిదే. ఎలాగూ విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మే 30 ఉంది కాబట్టి దానికి దారి వదిలినట్టు ఉంటుంది. రత్నం ఎలాంటి కబురు తీసుకొస్తారనే దాని గురించి అందరూ ఎదురు చూస్తున్నారు. టీజర్ కాకుండా నేరుగా ట్రైలర్ లాంచ్ చేయబోతున్నారని మరో సమాచారం. అదెప్పడనేది రిలీజ్ డేట్ మీద ఆధారపడి ఉంటుంది. పబ్లిసిటీ పరంగా ఎలాంటి ప్లానింగ్ చేసుకోవాలనే దాని గురించి కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తారట. ప్యాన్ ఇండియా విడుదల కాబట్టి ఈవెంట్లు, ఇంటర్వ్యూలు అవసరమవుతాయి.

# వార్ 2 ఇంకా ఆలస్యమా




ఈ సంవత్సరం ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ క్లాష్‌గా ట్రేడ్ అభివర్ణిస్తున్న ఆగస్ట్ 14 జరిగే కూలీ వర్సెస్ వార్ 2 కోసం ప్రేక్షకులు విపరీతమైన ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇంకో 100 రోజుల్లో ఈ దిగ్గజాల యుద్ధాన్ని చూడబోతున్నాం. ప్రమోషన్ల పరంగా కూలి రెండు మూడు అడుగులు ముందే ఉండటం జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఫ్యాన్స్ ని ఖంగారు పెడుతోంది. తాజాగా కూలీ కౌంట్ డౌన్ టీజర్ వదిలారు. మొహాలు చూపించకుండా హీరోల బ్యాక్ షాట్స్ చూపించి అనిరుద్ రవిచందర్ అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో అంచనాలు ఎక్కడికో వెళ్లేలా కట్ చేశారు. రజినిని మాత్రమే కొంతమేర రివీల్ చేశారు.దీనికన్నా ముందు పాట ప్రోమో, అనౌన్స్ మెంట్ వీడియో, ఫస్ట్ లుక్ పోస్టర్స్ ఇలా కూలికి సంబంధించిన కంటెంట్ బాగానే వచ్చింది. కానీ వార్ 2లో తారక్, హృతిక్ ఎలా ఉంటారో కూడా చూపించలేదు. కనీసం ఒక్క ఇమేజ్ బయటికి రాలేదు. పాటల సంగతి తర్వాత కనీసం ఒక చిన్న టీజర్ వచ్చినా అభిమానులు పండగ చేసుకుంటారు. కానీ యాష్ రాజ్ ఫిలింస్ నిమ్మకు నీరెత్తనట్టు ఉంది. హడావిడి లేదు. హంగామా లేదు. సైలెంట్ గా పోస్ట్ ప్రొడక్షన్ పనులు చేసుకుంటోంది. ఇంకొక్క పాట బాలన్స్ ఉండటంతో త్వరలోనే ఇద్దరు హీరోల కాంబోలో దాన్ని షూట్ చేయబోతున్నారు. ఈ నెలాఖరుకి పూర్తవ్వొచ్చు. కంటెంట్ పరంగా పోల్చుకుంటే రెండు సినిమాలు నువ్వా నేనా అనే స్థాయిలో ఉన్నాయి. కూలిలో రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ ఊరిస్తుండగా వార్ 2లో జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ల కాంబో హైప్ ని ఎక్కడికో తీసుకెళ్తోంది.



# అన్న కొడుకు ఎంట్రీకి మహేష్ బాబు ప్లానింగ్

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరో ఎంట్రీకి రంగం సిద్ధమవుతోంది. మహేష్ బాబు అన్నయ్య రమేష్ బాబు కొడుకు జయకృష్ణను లాంచ్ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు సమాచారం. కీలకమైన ఈ బాధ్యతను మంగళవారం దర్శకుడు అజయ్ భూపతికి ఇచ్చినట్టు ఫిలిం నగర్ టాక్. రాజకుమారుడుతో మహేష్ ని సోలో హీరోగా ఇండస్ట్రీకి పరిచయం చేసిన నిర్మాత అశ్విని దత్ ఈ ప్రాజెక్టు టేకప్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిసింది. కథ ఓకే అయ్యిందని, స్క్రిప్ట్ తయారు చేసే పనిలో ఉన్నారని, ఎస్ఎస్ఎంబి 29కి బ్రేక్ ఇచ్చారు కాబట్టి మహేష్ ప్రస్తుతం ఈ పనులు పర్యవేక్షిస్తున్నట్టు తెలిసింది. ఇంత పర్సనల్ గా మహేష్ శ్రద్ధ తీసుకోవడానికి కారణాలు అనేకం. తనకన్నా ముందు హీరోగా తెరంగేట్రం చేసిన రమేష్ బాబు అభిమానుల అంచనాలకు తగ్గట్టు ఎక్కువ కాలం హీరోగా కొనసాగలేదు. సూపర్ స్టార్ కృష్ణ తనవంతుగా పద్మాలయ బ్యానర్ మీద చాలా సినిమాలు తీశారు కానీ వాటిలో సక్సెస్ అయినవి తక్కువ. దీంతో రమేష్ నటన నుంచి విరమించుకుని ఇతర వ్యాపారాలు, నిర్మాణం వైపు వెళ్లిపోయారు. అన్నయ్య నట ప్రయాణం అలా అసంపూర్ణం కావడంతో పాటు వారసుడిని తెరమీద చూడక ముందే కన్నుమూయడం మహేష్ బాబుని జయకృష్ణ మీద ప్రత్యేక ఫోకస్ పెట్టేందుకు దారి తీశాయి. అధికారిక ప్రకటనతో పాటు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. జయకృష్ణకు ఫ్యాన్స్ పరంగా మంచి మద్దతు దక్కే అవకాశాలు బోలెడు. కృష్ణ గారి మనవడు, మహేష్ అన్న కొడుకు, రమేష్ వారసుడు ఇలా నేరుగా రక్త సంబంధం ఉన్న హీరో కావడంతో సరైన నటన, కంటెంట్ తో వస్తే మటుకు ఖచ్చితంగా రిసీవ్ చేసుకుంటారు. సుధీర్ బాబుతో పోల్చుకుంటే జయకృష్ణకు సపోర్ట్ ఎక్కువ రావడం సహజం. అందం, రూపంలో మహేష్ కు కాస్త దగ్గరగా అనిపించే జయకృష్ణ ఇప్పటికే నటన, డాన్స్, ఫైట్స్ తదితర అంశాల్లో శిక్షణ తీసుకున్నాడని సమాచారం. ఒక పెద్ద ఈవెంట్ ద్వారా ఓపెనింగ్ చేయొచ్చని టాక్.

**ఈ హీరోయిన్ సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ నటి 'మిమ్మల్ని మీరు ప్రేరేపించుకోండి' అంటూ ఓ క్యాప్షన్ జోడించి.. ఔట్ ఫిట్ డ్రెస్సులో దర్శనమిచ్చింది. వైట్ కలర్ స్టైలిష్ డ్రెస్సులో స్టన్నింగ్ స్టైల్స్ కుర్రాళ్లను కుదురుగా ఉండనివ్వడం లేదు.**



# 'సింగిల్' నవ్వుల సినిమా



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెన్‌మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీల క పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు ద ర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిలమ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. సింగిల్ సినిమా మే 9న థియేటర్లలోకి రానుంది.ఈ సందర్భంగా హీ రోయిన్ కేతిక శర్మ మీడియాతో మాట్లాడుతూ ''ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్ లో కనిపిస్తా ను. ఈ కథలో ఎమోషన్ నా క్యారెక్టర్ ద్వారానే వస్తుంది. కొన్ని సీరియస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ ఎం టర్‌టైనర్. ఈ సినిమాలో లవ్ స్టోరీ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. శ్రీ విష్ణు కామెడీ టైమిం గ్ చాలా యూనిక్ గా ఉంటుంది. ఇవానా వెరీ బ్యూటిఫుల్ గర్ల్. ఆన్ స్క్రీన్ లో మా మధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. డైరెక్టర్ కార్తీక్ రాజు ఈ సి నిమాని హైలీ ఎంటర్‌టైనింగ్ మూవీగా తీర్చిదిద్దా రు. కామెడీ చేయడం అంత సులభం కాదు. ఇందులో ఇంటర్వెల్ బ్యాంగ్ నాకు చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. ప్రేక్షకులకి కావలసిన నవ్వు లు పంచే సినిమా ఇది. 'సింగిల్' నాకు స్పెషల్ మూవీ. ఇక ప్రస్తుతం హిందీలో ఒ క సినిమా చేస్తున్నాను. అలాగే తమిళ్, తెలుగు బైలింగ్వల్ ఒకటి చేస్తున్నాను. ఇంకొన్ని ప్రాజెక్ట్ కూడా ఉన్నాయి''అని అన్నారు.

# మోక్షజ్ఞ కోసం ఇంకో ఏడు నెలలు



ఎదురుచూసి చూసి అలిసిపోయిన నందమూరి అభిమానులు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఇంకొంత కాలం ఎదురు చూడక తప్పేలా లేదు. గత ఏడాది ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఒక సినిమా ప్రకటించాక ఆగిపోయిన సంగతి తెలిసిందే. ఈ కాంబో వస్తే బాగుంటుందని ఫ్యాన్స్ భావించారు కానీ జరగలేదు. ఇప్పుడిరకో ఏడు నెలలు వెయిటింగ్ చేయక తప్పదని లేటెస్ట్ అప్డేట్. ప్రస్తుతం శిక్షణ మొత్తం పూర్తి చేసుకున్న మోక్షజ్ఞ ఫిజికల్ ఫిట్ నెస్ కోసం మరికొంత సమయం తీసుకోబోతున్నాడట. ఈలోగా దర్శకుడు, బ్యానర్, కథకు సంబంధించి బాలకృష్ణ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్టుగా చెబుతున్నారు. గౌతమిపుత్ర శాతకర్ణి, ఎన్టీఆర్ కథానాయకుడు, ప్రజానాయకుడు తీసిన దర్శకుడు క్రిష్ చేతికి మోక్షజ్ఞ ఎంట్రీ బాధ్యతని ఇవ్వబోతున్నట్టు ఇన్ సైడ్ టాక్. ఆదిత్య 369 సీక్వెల్ గా బాలయ్య సిద్ధం చేసుకున్న ఆదిత్య 999 స్టోరీ ద్వారా ఈ లాంచ్ జరగాలని కోరుకుంటున్నారట. నిజానికిది స్వీయ దర్శకత్వంలో తీయాలనేది బాలకృష్ణ ముందు అనుకున్న ప్లానింగ్. కానీ వరస హిట్లతో కెరీర్ దూసుకుపోతున్న టైంలో డైరెక్షన్ ని నెత్తి మీద వేసుకుంటే ఒత్తిడి పెరిగి లేనిపోని చిక్కులు వస్తాయని భావించి ఆ మేరకు క్రిష్ తో సంప్రదింపులు జరిగి దాదాపు లాక్ చేసే దిశగా నిర్ణయం తీసుకున్నట్టుగా చెబుతున్నారు. డిసెంబర్ నుంచి మొదలవ్వొచ్చు. ఇది నిజమైతే బాలయ్య అభిమానులకు గుడ్ న్యూసే. ఆదిత్య 369 కొనసాగింపు కోసం ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ఇటీవలే రీ రిలీజ్ చేసినప్పుడు అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడా దిశగానే ప్రణాళిక సిద్ధం కావడం విశేషం.

# చిన్న ఫ్యామిలీ పెద్ద రచ్చ చేస్తోంది



అదేమీ పాతిక కోట్లు రెమ్యునరేషన్ తీసుకునే హీరో నటించిన సినిమా కాదు. పోనీ దర్శకుడికి ప్యాన్ ఇండియాలు తీసిన అనుభవం ఉందా అంటే అదీ లేదు. పట్టుమని పాతికేళ్ళు లేని కుర్రాడు. క్యాస్టింగ్ లో రకరకాల భాషలకు చెందిన ఆర్టిస్టులతో కలర్ ఫుల్ గా ఉందాని అడిగితే సమాధానం నో. మొత్తం అరవ నటీనటులే. అయినా సరే టూరిస్ట్ ఫ్యామిలీ ఈ పరిమితులన్నీ దాటుకుని వసూళ్ల రచ్చ చేస్తోంది. మొన్న శుక్రవారం సూర్య రెట్రో, నాని హిట్ 3 ది థర్డ్ కేస్ తో పాటు విడుదలైన ఈ చోటా ఎంటర్ టైనర్ కేవలం తమిళంలో మాత్రమే రిలీజైనప్పటికీ కలెక్షన్ల పరంగా వీక్ డేస్ లో మిగిలిన వాటిని డామినేట్ చేస్తోంది.సోమవారం బుక్ మై షో ట్రెండ్స్ గమనిస్తే టూరిస్ట్ ఫ్యామిలీకి నిన్న 66 వేల టికెట్లు అమ్ముడుపోగా, హిట్ త్రీకి 59 వేలు, రెట్రోకి 35 వేల టికెట్లు సేలయ్యాయి. కేవలం ఒక భాషలోనే రిలీజ్ చేసిన చిన్న చిత్రం ఇంత రచ్చ చేస్తే మల్టీ లాంగ్వేజెస్ లో వచ్చిన మిగిలిన రెండూ దానికన్నా కింది స్థాయిలో ఉండటం గమనార్హం. ఇటీవలి కాలంలో నిర్మాతలు తమ సినిమాలు బాగా ఆడకపోతే ఆ నెపాన్ని సీజన్, రివ్యూలు, క్రికెట్, ఎండల మీదకు తోసేస్తున్నారు తప్ప తమ లోటుపాట్లని విశ్లేషించుకోవడానికి ఇష్టపడటం లేదు. కానీ ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారో చాలా స్పష్టంగా టూరిస్ట్ ఫ్యామిలీ, హిట్ 3 నిరూపిస్తున్నాయి. ఇప్పుడీ స్మాల్ సెన్సేషన్ ని కొనేందుకు టాలీవుడ్ నుంచి పోటీ ఏర్పడిరదని సమాచారం. కొందరు డబ్బింగ్ హక్కుల కోసం సంప్రదిస్తుండగా మరికొందరు రీమేక్ రైట్స్ అడుగుతున్నారట. ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని వినికిడి. ఒకవేళ అలా చేసే పనైతే అనువాదం చేయడమే ఉత్తమం. ఎందుకంటే ఒరిజినల్ వెర్షన్ లో ఉన్న సోల్ ని తెలుగులో మళ్ళీ పునఃసృష్టించడం కష్టం.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## కెప్టెన్సీ వదిలేయడానికి కారణం అదే



2021 ప్రపంచకప్ తర్వాత టీం ఇండియా కెప్టెన్సీ బాధ్యతల నుంచి విరాట్ కోహ్లీ తప్పకున్నాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికా జట్టుతో ఓటమి తర్వాత అతను టెస్ట్ కెప్టెన్సీ నుంచి కూడా వైదొలిగాడు. అనంతరం జరిగిన ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కెప్టెన్సీ నుంచి కూడా అతను తప్పకున్నాడు. అయితే విరాట్ ఇలా చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. అసలు అతను ఎందుకు అలా చేశాడా? అని అంతా అనుకున్నారు. తాజాగా విరాట్ కోహ్లీ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. 'ఆర్సిబి బోల్డ్ డైరీస్' పాడ్‌కాస్ట్‌లో అతను ఈ విషయం గురించి మాట్లాడాడు. తాను ఒక దశలో తీవ్ర ఒత్తిడి గురయ్యానని విరాట్ వెల్లడిరచాడు. భారత జట్టుకు 7-8 సంవత్సరాలు, ఆర్‌సిబికి 9 సంవత్సరాలు కెప్టెన్‌గా ఉన్న సమయంలో తను ఆడిన ప్రతీ మ్యాచ్‌లో తన బ్యాటింగ్‌పై అంచనాలు ఉండేవి అని పేర్కొన్నాడు. అదే తనలో ఒత్తిడి పెంచిందని తెలిపాడు. అందుకే కెప్టెన్సీ బాధ్యతల నుంచి బయటపడ్డానని.. ఇప్పుడు ప్రశాంతంగా పరుగులు చేస్తున్నానని అతను స్పష్టం చేశాడు. ఈ సీజన్‌లోనూ అతను చక్కగా పరుగులు చేయగలుగుతున్న అని పేర్కొన్నాడు.



## హర్మన్‌ప్రీత్ సేనకు పరీక్ష

ముక్కోణపు సిరీస్‌లో భారత మహిళలజట్టు చివరి లీగ్ మ్యాచ్ బుధవారం ఆడనుంది. టోర్నీలో భాగంగా తొలుత ఆడిన రెండు లీగ్ మ్యాచుల్లోనూ గెలిచి దాదాపు ఫైనల్‌కు చేరుకుంది అనుకున్నా%ా% ఆతిథ్య శ్రీలంకతో జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన్ అనూహ్యంగా ఓటమిపాలైంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా మహిళలతో బుధవారం జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిస్తే హర్మన్‌ప్రీత్ సేనకు ఫైనల్ బెర్త్ ఖాయం కానుంది. మిగిలిన జట్లతో పోల్చిచూస్తే భారత్‌కు మెరుగైన రన్‌రేట్ కలిగి ఉంది. మరోవైపు దక్షిణాఫ్రికా మహిళలు ఆడి రెండు లీగుల్లోనూ ఓడి ఫైనల్ బెర్త్ నుంచి దాదాపు నిష్క్రమించినా.. ఆ జట్టు భారత్, శ్రీ లంకతో ఒక్కో మ్యాచ్ ఆడాల్సి ఉంది. భారత్ మూడు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. శ్రీలంక కూడా మూడిరట రెండు విజయాలు సాధించి, రన్‌రేట్ విషయంలో భారత్ కంటే వెనుకబడి రెండో స్థానంలో ఉంది. సౌతాఫ్రికా జట్టు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో పరాజయాలు ఎదుర్కొని చివరి స్థానంలో నిలిచింది. శ్రీలంకతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని లంక 5 బంతులు మిగిలుండగానే 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు 11న జరిగే ఫైనల్లో టైటిల్‌కై తలపడనున్నాయి.




## క్యాచ్‌లు చేజార్చుకున్న గుజరాత్..

వాంఖడే స్టేడియం వేదికగా.. ముంబై ఇండియన్స్ జట్టుతో జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఫీల్డింగ్‌లో అశ్రద్ధ కొట్టొచ్చినట్టుగా కనిపించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్ టైటాన్స్‌కి శుభారంభం లభించింది. తొలి ఓవర్‌లోనే రికెల్‌టన్ ఔట్ కాగా విల్‌జాక్స్ క్రీజ్‌లోకి వచ్చాడు. వచ్చిన రెండో బంతికే అతను క్యాచ్ ఇవ్వగా.. సాయి సుదర్శన్ దాన్ని డ్రాప్ చేశాడు. ఆ తర్వాత నాలుగో ఓవర్‌లోనే రోహిత్ శర్మ ఔట్ అయ్యాడు. అయితే క్రీజ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్ పది పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ప్రశిద్ధ్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చాడు. ఈ క్యాచ్‌ని సాయి కిశోర్ వదిలేశాడు. మరోసారి ఆరో ఓవర్‌లో అర్షద్ బౌలింగ్‌లో విల్‌జాక్స్ క్యాచ్ ఇవ్వగా.. సిరాజ్ ఆ బంతిని చేజార్చుకున్నాడు. ఫలితంగా 29 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. ఆ తర్వాత రషీద్ ఖాన్ వేసిన 12వ ఓవర్ నాలుగో బంతికి జాక్స్(53) సాయి సుదర్శన్‌కి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో ప్రస్తుతం 13 ఓవర్లు ముగిసేసరికి ముంబై 5 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. క్రీజ్‌లో తిలక్ వర్మ(6), నమన్ ధీర్(1) ఉన్నారు.







## చెన్నై ఛేజింగ్ మ్యాజిక్

ఐపీఎల్ 18 సీజన్‌లో కీలక మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఓటమి పాలైంది. ఈడెన్ గార్డెన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతాపై చెన్నై సూపర్ కింగ్స్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో 12 మ్యాచ్‌ల్లో ఆరో ఓటమిని ఎదుర్కొన్న కోల్‌కతా ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. తొలుత కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్లు ఆయుష్ మాత్రే, డేవాన్ కాన్వే డకౌట్ అయ్యారు. అయితే, వన్‌డౌన్‌లో వచ్చిన అరంగేట్ర ఆటగాడు ఉర్విల్ పటేల్ (31; 11 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. డెవాల్డ్ బ్రెవిస్ (52; 25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. తొలుత నిలకడగా ఆడిన బ్రెవిస్.. వైభవ్ అరోరా వేసిన 11 ఓవర్‌లో చెలరేగిపోయాడు. వరుసగా 6, 4, 4, 6, 6, 4 బాదేసి 30 పరుగులు పిండుకున్నాడు. శివమ్ దూబె (45; 40 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) రాణించాడు. చివర్లో కాస్త ఉత్కంఠ నెలకొనగా.. ధోనీ (17*; 18 బంతుల్లో 1 సిక్స్) జట్టును విజయతీరాలకు చేర్చాడు. రవీంద్ర జడేజా (19; 10 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), అశ్విన్ (8) పరుగులు చేశారు. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా 3, వరుణ్ చక్రవర్తి 2, హర్షిత్ రాణా 2, మొయిన్ అలీ ఒక వికెట్ తీశారు. ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన చెన్నైకి 12 మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం. కోల్‌కతా బ్యాటర్లలో ఓపెనర్ రహ్మనుల్లా (11) త్వరగానే నిష్క్రమించగా.. సునీల్ నరైన్ (26; 17 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా.. ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. కెప్టెన్ అజింక్య రహానె (48; 33 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. ఆండ్రీ రస్సెల్ (38; 21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. మనీశ్ పాండే (36*; 28 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ (4/31) మెరిశాడు. అన్షుల్ కాంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.



## తేలిపోయిన సన్ రైజర్స్

ఐపిఎల్ సీజన్ 2025లో కిందటి రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది. భారీ ఆశలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ చెత్త ఆటతో నాకౌట్‌కు చేరకుండానే నిష్క్రమించింది. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్ మూడు విజయాలు మాత్రమే సాధించింది. ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయ్యింది. దీంతో ఏడు పాయింట్లు మాత్రమే సాధించిన హైదరాబాద్ ప్లేఆఫ్‌కు దూరమైంది. ఢల్లీక్యా పిటల్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన కీలక మ్యాచ్ వ ర్షం వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఈ మ్యాచ్ ర ద్దు కావడంతో హైదరాబాద్ ప్లేఆఫ్ ఆశలకు తెరపడిరది. 2024లో అసాధారణ ఆటతో ఫైనల్ వరకు దూసుకొచ్చిన సన్‌రైజర్స్ ఈసారి మాత్రం అత్యంత పేలవమైన ప్రదర్శనతో తేలిపోయింది. బ్యాటింగ్, బౌలింగ్ వైఫల్యం జట్టుకు శాపంగా మారింది. వి ధ్వంసక బ్యాటర్లుగా పేరున్న అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, క్లాసెన్, ట్రావిస్ హెడ్, అభిషేక్ రెడ్డి తదితరులు తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమయ్యారు. ముఖ్యంగా అభిషేక్, ఇషాన్, హెడ్‌లు ఒకటి రెండు మ్యాచుల్లో తప్పిస్తే పెద్దగా ప్రభావం చూపలేక పోయారు. పంజాబ్‌పై అభిషేక్, రాజస్థాన్‌పై ఇషాన్‌లు కళ్లు చెదిరే శతకాలు త ప్పించి సన్‌రైజర్స్ టీమ్ నుంచి పెద్దగా బ్యాటింగ్ వి న్యాసాలు కనిపించలేదు. విధ్వంసక బ్యాటింగ్‌కు మరో పేరుగా చెప్పుకునే అభిషేక్, హె డ్‌లు ఈసారి పూర్తిగా నిరాశ పరిచారు. వీరిపై జ ట్టు భారీ ఆశలు పెట్టుకున్నా పెద్దగా ఫలితం లేకుం డా పోయింది. కిందటి సీజన్‌లో చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఐపిఎల్‌లో ఎన్నో రికార్డులను తిరగ రాసిన ఈ జోడీని 2025లో మాత్రం పూర్తిగా చేతులెత్తేసింది. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు జరగగా ఒ క్క పంజాబ్ మ్యాచ్‌లో మాత్రమే ఈ జోడీ మెరుగైప ఆరంభాన్ని అందించింది. మిగతా మ్యాచుల్లో పూ ర్తిగా విఫలమైంది. వీరి వైఫల్యం జట్టుపై బాగానే ప్రభావం చూపించింది. ఇక భారీ ఆశలు పెట్టుకు న్న ఇషాన్ కిషన్ ఒక్క మ్యాచ్‌లో మాత్రమే జట్టుకు అండగా నిలిచాడు. మిగతా అన్ని మ్యాచుల్లోనూ చె త్త ఆటతో నిరాశ పరిచాడు. జట్టుకు అండగా నిలుస్తాడని భావిస్తే ఇషాన్ మాత్రం అంచనాలకు తగినట్టు రాణించలేక పోయాడు. నితీశ్ కుమార్ రెడ్డి కూడా పేలవమైన బ్యాటింగ్‌తో సతమతమయ్యా డు. అతను కూడా పూర్తిగా నిరాశే మిగిల్చాడు. ఏ మ్యాచ్‌లోనూ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక పోయాడు. హెన్రిచ్ క్లాసెన్ ఒక్కడే కాస్త నిలకడగా బ్యాటింగ్ చేశాడు. మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో సన్‌రైజర్స్‌కు నిరాశ తప్పలేదు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in